The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును.

సం॥ చందా రూ ౬-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౪

హైదరాబాదు, (దక్కన్.)
GOLKONDA PATRIKA
HYDERABAD, (Dn.) SATURDAY 17-12-32

ఒకవారము తరువాత ప్రాతపత్రికకోరినచొ వెలకు పరిమితి లేదు.

సంపుటము ౬ } శా.శ. ౧౮౫౪ అంగీరస సం॥ మార్గశిర బ॥ ౪ శనివారము ౧౪-౩-౧౩౪౨ ఫ॥ { సంచిక ౬౨

అస్పృశ్యత శాస్త్ర సమ్మతము కాదు

శ్రీ పండిత కావ్యకంఠ గణపతిశాస్త్రిగారి అభిప్రాయము

౧౯౨౮ సం॥న జరిగిన పండిత పరిషత్సభలో శ్రీ శాస్త్రిగారు అస్పృశ్యత శాస్త్రసమ్మతముగాదని నిరూపించుచు గావించిన అధ్యక్షోపన్యాసము.

సోదర సోదరీమణులారా! నాయొక్క యోగ్యత సాధారణమైనను పండితవర్గమునకుచేరిన నన్ను మీరీ మహాసభకు అధ్యక్షునిగా ఎన్నుకొనినందున పండితవర్గమునకే మర్యాద చేసినవారైతిరి. అస్పృశ్యులుగా వ్యవహరింపబడు పంచముల యొక్క ఉద్ధరణమునకై రాజకీయ కక్షులవారందరును యత్నించుచున్నారు. కాని పూర్వాచార పరాయణులు మాత్రము యీ పంచముల అస్పృశ్యత శాస్త్రసిద్ధమని నమ్ముచు దీనియుద్యమము మతి ధర్మవిరుద్ధమని తలచుచున్నారు. కనుక ముఖ్యముగా నేనీ యుపన్యాసములో అస్పృశ్యత శాస్త్రసిద్ధము కాదనువిషయమునే నిరూపించ యున్నాను.

పూర్వాచార పరాయణుల వాదము

గౌతమస్మృతిలో, "అత్యే ప్రాకృష్ట" అను సూత్రముకలన బ్రాహ్మణ స్త్రీయందు శూద్రునకు పుట్టినవాడు ప్రాతికూలుడని చెప్పయున్నది. యాజ్ఞవల్క్య స్మృతియందు "శూద్రా ద్యాతస్తు చండాలస్సర్వధర్మ బహిష్కృతః" అని వీనినే సర్వధర్మ బహిష్కృతునిగ చెప్పినది. మనుస్మృతియందు "శూద్రా దాయోగవః క్షత్తా చండాలశ్చాధమో నృణాం" అని వీనినే మనుష్యాధమునిగా చెప్పినది. ఇంకను యీ లక్షణము గల చండాలుని అస్పృశ్యులనియు గ్రామ బహిర్వాసము చేయవలసినవారనియు చెప్పబడియున్నది. మనను స్మృతులు ప్రమాణములుగనుక మనము చండాల స్పర్శను చేసినయెడల మతభ్రష్టుల మగుదుము.

వాదము ఏదైన

ఇప్పుడు మనము చర్చింపవలసినది స్మృతులలో విశేషింపబడిన బ్రాహ్మణ స్త్రీయందు శూద్రునకు పుట్టినవారే యీ పంచములని విచారింపవలసి యున్నది. అందుకు తగిన నిదర్శనములను పూర్వాచార పరాయణులు చూపజాలకపోయిరి. బ్రాహ్మణ స్త్రీల వ్యభిచార ప్రాబల్యము చేతనే బ్రాహ్మణులకంటె అనేకమడుంగులు సంఖ్యలో నధికులైన పంచమజాతి యేర్పడినదని చెప్పసాహసించుట మన ప్రాచీనకులస్త్రీల నవమానించుటయే యగును. చండాలశబ్దము ఒక్క దూషణార్థమందు నుపయోగించు పదముగాని ప్రత్యేకజాతి వాచకముగాదు. బ్రాహ్మణులకు సమానగోత్రముగల కన్యయందు పుట్టిన పిల్లవాండ్రనుకూడ చండాలురని స్మృతి చెప్పినది. పెద్ద



భార్యను అగౌరవించి వేఱు వర్ణమునందు పుట్టిన ద్వితీయ భార్యతో నైన బిడ్డలను అనినబ్రాహ్మణుడు చండాలుడని చెప్పబడియున్నది. ఈవిధముగా అనేక తప్పుగార్యము లకు పుట్టినవారిని, చేసినవారినిగురించి చండాలురుగా స్మృతు లు చెప్పుట గలదు వారియందు ప్రాయశ్చిత్తమేమనగా? బ్రాహ్మణ స్త్రీని, శూద్రునకిచ్చి వివాహము చేయకూడదనియు, సగోత్రవివాహము నిషిద్ధమనియు. ప్రథమభార్యను అగౌరవ పర చకూడదనియు పర్యవసానమగును. ముఖ్యముగా అస్పృశ్య పదము దూషణముగా పంచమ శబ్దమునుపయోగింపబడుటచే మనకీ సంశయములు వచ్చినవి. పంచములు స్మృతులందు నిషేధింపబడిన చండాలురేయని సిద్ధాంతీకరించుటకు సాధ్యము కాదు. కనుక అస్పృశ్య వచనమునుచే వారలస్పృశ్యులని చెప్పుట పాడిగాదు.

ఈ పంచము లెవరు ?

ఈ పంచములు బ్రాహ్మణ స్త్రీయందు శూద్ర సంకరమువలన పుట్టినవారయినయెడల. వారిదే జాతివారు. మను స్మృతియందు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యస్త్రయో వర్ణాద్విజా తయః చతుర్థ ఏకజాతస్తు, శూద్రో నాస్తితు పంచమః) అని చెప్పియున్నదిగదా? అట్లుండగా సమాధానము చెప్పుదను వినుడు. శూద్రులు యను తెగలుగ నున్నవారి లో యిప్పుడు వ్యవహారములోనున్న శూద్రులు అవిరవళులు పంచములు [illegible] యీవిధముగా అయిను స్వతం త్రజాతులున్నవి. ఋగ్వేదములో పంచజన పంచక్షితి పంచ చర్షణీ శబ్దములచే స్పష్టముగా తెలియుచున్నది. క్షితిచర్షణీ శబ్దములు మనుష్యవాచకములు. ప్రస్తుత పంచములు బ్రాహ్మ ణ స్త్రీ శూద్రసంకరజాతివారైన యెడల స్వతంత్రముగ ఆయు [illegible] చెప్పుట పనుంజనస్యై యుండెను. వర్ణములను అనులోమ ప్రతిలోమ సంకరములను కలిపి చెప్పిన యెడల పదునారు జాతులగునే గాని అయిదు జాతులుగావు. పంచజనశబ్దమునకు వ్యాఖ్యానము చేయునప్పుడు నిరుక్తము నందు . చత్వారో వర్ణానిషాదః పంచమః అని చెప్పబడి యున్నది ఈ నిషాదుని అనుగుదునొందా పంచమ వాచక ములలో పఠించియున్నారు. [illegible] వ్యవహరింపబడు చున్న చండాలపదము యౌగికము. చండకృత్యములు చేయు వాడు చండాలుడు. స్మృతులలో చెప్పబడిన చండాలపద ము పారిభాషికము. బ్రాహ్మణస్త్రీయందు శూద్రునకు బుట్టి నవాడు మంచివాడైనను ఘాతకుడైనను చండాలు డే యగుచున్నాడు. స్మృతులలో చెప్పబడిన స్పర్శాది నిషే ధము, పారిభాషిక చండాలురకే గాని, యౌగిక చండాలురకు లేదు. ఈవిభాగము ముందు అగస్త్యద్యములో గూడ నెరుగుదురు.

సంకరజాతి స్మృతుల బలము

దంపతులు భిన్నజాతులగునప్పుడు పిల్లవాండ్రు యేజాతివారగుదురను విషయములో స్మృతులకు పరస్పర విరోధము కలదు. ఒకస్త్రీని జారిణిగా పుట్టినవాడు తండ్రి తల్లుల లో ప్రధానుడైన వాని జాతిని పొందుచున్నట్లు కన్పట్టుచున్న ది. విశ్రవస్సు అనే బ్రాహ్మణునకు రాక్షస స్త్రీ యందు పుట్టి న రావణ కుంభకర్ణులు తల్లిజాతిని పొందిరి (రాక్షసులనగా ఆర్యేతరులు) భీమునకు హిడింబియందు పుట్టిన ఘటోత్కచు డు తల్లిజాతిని పొందెను. అర్జునునకు నాగకన్యయగు ఉలూపి యందు కలిగిన ఇరావంతుడు తల్లిజాతినే పొందెను. క్షత్రియుడు అగు యయాతికి బ్రాహ్మణకన్యయగు దేవయానియం దు పుట్టిన యదువు తండ్రిజాతిని [illegible] విశ్వామిత్రుని అగస్త్యమునికి క్షత్రియకన్యయగు లోపాముద్రయందు బుట్టి న సంతానము బ్రాహ్మణులైరి ఇప్పటికిని మళయాళములో బ్రాహ్మణులకు క్షత్రియ కన్యలయందు కలిగినవారు క్షత్రియు లగుచున్నారు. ([illegible]) నాయర్ కన్యలకు పుట్టినవారు నాయర్లగుచున్నారు. ఈ యుదాహరణ ములబట్టి చూడగా సంకరజాతులసంజ్ఞలు పెట్టి పారిభాషి కములని తెలియుచున్నవి.

స్మృతి ప్రామాణ్యము

వాదమునకు గాను ప్రకృత పంచములు స్మృతులలో నిషేధించిన చండాలురే అనుకొన్నను ఆనిషేధ స్మృతుల యొక్క ప్రామాణ్యమును గురించి కొంత చర్చించుచున్నా ను. జైమిని మహర్షి స్మృతి ప్రామాణ్య ప్రస్తావములో నాల్గు సూత్రములను రచించి యున్నాడు:—

౧ ధర్మస్య శబ్దమూలత్వా [illegible]

౨ అపి వా కర్తృసామాన్యాత్ ప్రమాణమనుమానం స్యాత్

౩ విరోధే త్వనపేక్షం స్యాదసతి హ్యనుమానం

౪ హేతుదర్శనాచ్చ.

వీని తాత్పర్యము— ౧ ధర్మమునకు వేదప్రమాణము గని స్మృతి ప్రమాణము కాదని పూర్వపక్షము. ౨, [illegible] వేదములోనే [illegible] స్మృతులను రచించినారు గనుక వాని ననుమాన ప్రమాణముగ ఒప్పుకొనవచ్చునని సిద్ధాంత ము. ఇట్టి అనుమాన ప్రమాణముగా స్మృతియందు చెప్ప న విషయమునకు మూలము వేదములందు మనకు తెలియకపోయి నను చెప్పుటచేత [illegible] మూలము ఉండవచ్చునని యూహించుట.

క్షియించే మహాపరాధము ప్రతిబంధకమయియున్నది. మొదటిది ప్రత్యక్ష శ్రుతికి విరుద్ధముగా స్మృతి వచనమున్న యెడల దానిని ప్రమాణముగా గ్రహించకూడదు. ఈ స్మృతి కాయడు రాగము చేగాని ద్వేషముచేగాని ఆ విషయమును చెప్పినట్లు మన మూహించుటకు కవకాశ మున్న యెడల ఆ స్మృతివచనము తనకు స్వతంత్రమైన వేదవాక్య మున్నట్లు చూపజాలక అప్రమాణ మగును.

ఇందువలన పైన నుదహరించిన ఛండాల స్పర్శ నిషేధ వచనములు ప్రత్యేక జాతి ద్వేషముచే వ్రాయబడి యుండవచ్చునని యూహించుట కవకాశ ముండినందువలన అవి ప్రత్యక్షమైన వేద వాక్యములే నని ప్రమాణములు కాజాలవు. అందువలన ఒకవేళ వీరే ఆ ఛండాలురని ఒప్పుకొన్నను అస్పృశ్యతి శాస్త్రసిద్ధము కానేరదు. ఉదాహరణముగా రెండు విషయములను చూపెదను. బ్రాహ్మణ రాజ స్త్రీయులైన వైష్ణవులు కానివారు ధర్మ బహిష్కృతులనియు చక్రాంకితములు మొదలగు విష్ణుచిహ్నములు లేనివారు అపవిత్రులనియు చెప్పబడియున్నది. "లింగినం చక్రినంద్రుష్ట్వా సచేలస్నానమాచరేత్" అని మరియొకవచనము కన్పట్టుచున్నది. వీటిని బట్టి యీ స్మార్తులు లింగధారులు వైష్ణవులు అందరు అపవిత్రులు కావలసివచ్చుచున్నది. ఈ వచనము లేల ప్రామాణ్యము పొందలేదు? ద్వేషముతో చెప్పినందువలన వీటికి ప్రామాణ్య ముండదని ప్రజలు ఒప్పుకొనక తిరస్కరించినప్పుడు వాటికి ప్రామాణ్య మున్న యెడల అందరు బ్రాహ్మణులు అస్పృశ్యులే అగుదురు. అట్టి ఛండాల నిషేధ స్మృతి కూడ ప్రమాణము కాదని ఏల ఒప్పుకొనగూడదు? ఈ వాదమును మేము సంగ్రహముగా చెప్పిన ఛండాలురుగా పంచములను ఒప్పుకొనినను మీరు తలచినట్లు అస్పృశ్యులుగా ఒకవేళ ఒప్పుకొనినను ... శాస్త్ర సమ్మతము కాదనియు చెప్పుటకు చూపితిని.

ధర్మాధికారము

ఇక పంచములు అస్పృశ్యులు కానపుడు వారికి ధర్మాధికారమున్నదా అనగా, హిందూ మతధర్మముల నాచరించుట కధికార మున్నదా అను విషయమును చర్చించుచున్నాను. పూర్వమీమాంసా శాస్త్రమునందు అత్యంతమో దారగుణము దయాసంపదయు నుగు బాదరి మహర్షి యొక్క మతమునందు అన్ని జాతులవారికిని వేదోక్త ధర్మములను ఆచరించుట కధికారము కలదని ఉదహరించబడియున్నది. సాల్టనజాతి వారలలో చేర్చి పరిగణింపబడిన అధికారులకు ప్రత్యక్షముగా వేదోక్త కర్మాధికారము కలదనియు, జైమిని మహర్షి కూడ ఒప్పుకొనియున్నాడు. నిషాదుడని చెప్పబడిన పంచమునకు ఒకవిధముగు యాగాధికారము కలదనికూడ జైమినియే ఒప్పుకొనియున్నాడు. వేదమునందు కొన్నిచోట్ల ఇతరజాతుల వారికి అగ్నిని ఆరాధించు అధికారము కలదని సూచించు మంత్ర మొకటి కన్పట్టుచున్నది.

యత్పఞ్చజనాః ... నిషసాదన మేదమే
కవిః గృహపతిర్యువా

అనగా ఏ అగ్నిహోత్రుడు ఐదుజాతుల వారిని ఆదరించి ప్రతి యింటియందును గార్హపత్యాగ్ని రూపుడైయున్నాడో,

అగ్నిని గురించి చెప్పినప్పుడు మరియొక మంత్రములో "... యజమాయ" అని చెప్పియున్నది. అనగా, ఒక్కొక్క మనుష్యునకును ఆరాధించ తగిన అగ్నికి తాత్పర్యము

ఇంకొక మంత్రమునందు "మిత్రో మపంచ యేమి రెజతా అభిష్టిశవసే" అనగా మహాశక్తి సంపన్నుడైన సూర్యునకు ఐదుజాతులవారు నమస్కరించుచున్నారు. పై వేదమంత్రము వలన హిందువులకు ప్రధాన కర్మలైన అగ్నిహోత్ర సంధ్యా వందనములు ఐదుజాతుల వారికి కూడ ఉండినట్లు ధ్రువపడుచున్నది. మనము ఇటీవల స్మృతిగ్రంథములకంటె స్వతంత్రమై, పవిత్రము గ్రంథమును పవిత్ర వేదమే ప్రజాపతిగనుక అందు అన్నిజాతుల వారికి ధర్మాచరణమునందు హక్కు కలదని చెప్పబడియున్నది. కనుక పంచములు ధర్మహీనులనియు, ధర్మమును చేయుటకు అనర్హులనియు చెప్పుటకు వలనుపడదు.

ఉపసంహారము

సహోదరులారా! సంగ్రహముగా శాస్త్రచర్చ జరిపించితిని ఇందుకు తగిన అనుకూల ప్రమాణము లెన్నియోకలవని మీరు నమ్మవచ్చును. నా అభిప్రాయ ప్రకారము పంచములు చేసినది ఒకతప్పు, మనము చేసినది యింకొకతప్పు. మనము జంతువులకు అభ్యంతరము లేదను వారివలె సంచరించుచు యిదివరకు హింసల వల్లనుండి విముక్తులు కాకయున్నారు.

మనము చేసిన తప్పేమనగా, పంచములను మనుష్యులనుగా కూడ ... బహిష్కరించి బానిసలనుగా చేసి పెట్టితిమి. వారి హింసాకర్మయొక్క ఫలితముగా వారెన్నియో బాధల ననుభవించిరి. ... సాంఘిక పరతంత్రత్వమునకు ఫలితముగా మనము రాజకీయ దాస్యము ననుభవించుచున్నారము. పంచములు స్వాతంత్ర్యమును సంపాదించుటకు హింసాకర్మమును వదలి ... మనము కూడ తప్పును దిద్దుకొని కాలానాడే తమ పాపమును పరి

శాసనము చేసికొందురుగాక! అగ్రజాతులవారు తమ సాంఘిక నిరంకుశత్వ పాపమును తెలిసికొని పశ్చాత్తాప మంది శుద్ధి పొందుదురుగాక! అస్పృశ్యతా నివారణము మత విరుద్ధము. రజస్వలాది దృష్టాంతములు కొందరు పండితులు చూపియున్నారు. అది వేరు కారణముల పైన నిలిచియున్నది ఆ అస్పృశ్యతకును దీనికిని సామ్యము లేదు కనుక మన అగ్రజాతులవారు ఏదియు జాగుసేయక యీ మహా పాపమునుండి విముక్తులగుదురుగాక! త్వరలో యీ రెండు జాతులవారు ఏకమత పతాకము క్రిందికి చేరుదురుగాక యని భగవంతుని ప్రార్థించుచున్నాను.

గ్రంథస్వీకారము

శ్రీ సత్యార్థప్రకాశము: పుటలు ... డబల్ క్రౌను సైజు. వెల ౨ రూపాయిలు మాత్రమే

దొరకుస్థలము:—

దక్షిణ హైదరాబాదు ఆర్యసమాజ్ రెసి
డెన్సిబజారు హైదరాబాదు దక్కన్

లేక

ఆర్యపుస్తకాలయము గుల్బర్గా

ఈ గ్రంథము తెనుగులో ముద్రింపబడినది. ఇది శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య మహర్షి శ్రీ శ్రీ శ్రీ దయానంద సరస్వతీ భగవత్పాదుల వారిచే మొదలు హిందీ భాషయందు వ్రాయబడియుండెను. దానినే తెనుగులో ననువదించి ప్రచురించియుండిరి. ఆ ప్రథమ ముద్రణములు తప్పులు చాలయుండెను. అవ్వి బాగుండినదికాదు.

ఇప్పుడిప్పటిలో మంచి స్లేజు కాగితములపై మంచి అచ్చుతో తప్పులేకుండ ముద్రింపబడి యోగ్యముగా నున్నది. ఇంత పెద్ద గ్రంథ మింతస్వల్పవెలకే యిచ్చుచున్నారనగా యోగ్యమే ఇక్కాలములో—

భాగ ... గ్రంథమును ... పెరిగి ౩౦ పుటలు ... కాగితము మంచిదిగాను ... ఆచరణము చేసి ... లమ్ముట —

మునుపు ... పుటలు ... క్రౌను సైజు గ్రంథమును ... భాగవతమంత గ్రంథమును రెండుచేయ్యవలెను ... ప్రశంసనీయులు. ఇంతటి తక్కువ వెలను బట్టియు, శ్రీ ... వ్యాసంపుల ... బట్టియు యీ గ్రంథము యొక్క పవిత్రతను బట్టియు, నేటికాలమున వీరు సంస్కరణవాదము చలవమును బట్టియు, యీ గ్రంథము కూడ అనునెలలలోనే ఖర్చుఅయిపోయి సోమరులు త్వరపడుడి మే

లొప్పుకొనిరి మరల తెలివాడ ... యాసకు వారిద్దరు అనుగ్రహమాకొరకు చేసియుండవలసినది ... చున్నది

అంధ్రులు ముఖ్యముగా నిజామురాష్ట్రాంధ్రులు కప్పక యీ గ్రంథమును కొని పారాయణముచేసి లాభము పొందుదురని నమ్ముచున్నాము.

శ్రీమత్పండిత
కొమ్మూరి గోపాలరాయ

సన్మాననిధి

(విరాళములను మరలాడు ఎనసతెనుగులోని ... డిస్ట్రిక్టు కోఆపరేటివ్ సెంట్రల్ బాంకికి ... పంపించి కే. గోపాలరావు పన్నే లెక్కను పంప ప్రార్థితులు.)

విజ్ఞాపనము

మద్రాసు, 26 నవంబరు 1932.

శ్రీ నెల్లూరు ఆంధ్రసభవారు

సుప్రసిద్ధాంధ్రవిద్వత్కవులగు శ్రీ కొమ్మూరి గోపాలరావు గారి వాల్మీకి నాటకమును రాబోవు క్రిస్మసుదినములలో మదరాసునందు ప్రదర్శించుటకును, ఆ సందర్భమందు ... గారిని సముచితముగ సత్కరించుటకును ... గోపాలరావు ... నాటకము ... ఆట్టిసేవ నింకను ... సమర్పించుటకు ... మహావ్యక్తులు, నాటకప్రదర్శనములు ... ముగ నుండవలెను.

కొబ్బరి, విద్యాపోషకులును ... సహృదయముననుకు ... సుందరస్వభావముతో ... వివిరాళము లొసంగి, సన్మాననిధిని పెంపొందింపవలయునని మేము ప్రార్థించుచున్నాము. ... గౌరవింపవలసిన నిదర్శనము లగును.

దేశోద్ధారక విశ్వదాత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, డిప్యూటీ ఆనరబిల్ వీ ఎస్ శ్రీనివాసశాస్త్రి పి. సి. సీ హెచ్., దివాన్ బహదూర్ పి. టి కుమారస్వామిశెట్టి సర్ పి ఎ. కుమారస్వామిశాస్త్రి ...

జాబులను జవాబులను మదరాసు ... నెం. 19 గృహమం నుండు షైన్ అడ్రెసు ... పాలకృష్ణరావు గారికి దయ చేసినప్పుడు ... యములకు స్పష్టము గా ... ప్రార్థితులు.

అలహాబాదు యొడంబడిక

బెంగాలు హిందువులు కొన్ని షరతులతో నొప్పుకొనుట

కలకత్తా డిసెంబరు ౨౫:—

బెంగాలు హిందువుల సర్వపక్షసభ జె. యన్. బానుగారి యధ్యక్షత్వమున నిన్న సాయంత్రము ఇండియను అసోసియేషను హాలులో జరిగెను. అలహాబాదు ఐకమత్యసభ తీర్మానములు చర్చింపబడెను.

బెంగాలు హిందువులకు ప్రత్యేకముగ కొన్ని శాసన సభాస్థానముల నిచ్చుట పద్ధతి యను మ్మతిమే నైయున ఒకసంఘము మరియొక సంఘముతో పోరాటము. సకు దిగిక శాంతికై యత్నించుచున్నా బెంగాలు హిందువులు తమ వాదమును మాని బెంగాలు శాసన సభయందు బెంగాలు మహమ్మదీయులకు ౧౦౦కి ౫౧ స్థానములను ప్రత్యేకించుట కొప్పుకొన గలరు. అయితే మొత్తము శాసన సభలో ౧౦౦కి ౪౪ స్థానములు హిందువులకు రావలెను. ౧౦ సంవత్సరముల తర్వాత యిప్పుడు యూరోపియనుల కున్న ప్రత్యేకనియోజక వర్గములను ప్రత్యేకస్థానముల నెట్టు పద్ధతియు వెంటనే రద్దుకావలెను. పంజాబుకు సంబంధించిన పరిష్కారములో నున్నటువంటి తగిన రక్షణలు బెంగాలులో అల్పసంఖ్యాకులగు హిందువుల కీయవలెను. ఎన్నికలు సంయుక్త నియోజకవర్గ పద్ధతిననుసరించి జరుగవలెను.

క్రొత్త రాజ్యాంగ చట్టమునందు బెంగాలీ భాష మాటలో నుండు చోట్ల నన్నిటిని బెంగాలులో చేర్చవలెను. బెంగాలు తప్ప ఐకమత్యసభకు పోత్రు వారికి యీ విషయమున [illegible]" ని సభవారు నిర్ణయించిరి. (ఆ. ప్రె.)

వివిధవార్తలు

యంత్రపిశాచము

కొత్తతరగు పేటలో నున్న శ్రీకంచి శివప్ప శివప్పగారి నైసుమిల్లులో నవంబరు ౨౯వ తేదినాటి మధ్యాహ్నము మిల్లుయొక్క అధిపతి యగు కె. ఆర్. సిద్దప్పగారు యంత్రములను పరిశీలించుచుండగా కట్టుకొన్నగుడ్డ యంత్రమునకు తగిలి వారు మాంసముగా లాగబడిరి. ఇది తెలియగానే యంత్రము ఆపబడెను. గాని ప్రాణరక్షణము నిష్ఫలమయ్యెను వారు వెంటనే మరణించిరి.

సిపాయియొక్క దౌర్జన్యము

బెంగుళూరు బ్రిటిషు కంటోన్మెంటు మిలిటరీ లైన్సులో నాయకు జూలుసింగు అను సిపాయి మర్దనసింగు చక్రపాణిసింగు అనువారలను కత్తితో పొడిచిచంపెను. అతనిని అరెస్టుచేసిరి.

కడలూరు జెయిలు పరిస్థితులు

పల్లాకి మిడి కాంగ్రెసు కమిటీయందు పనిచేసియున్న జనవరి ౯వ తేదీనాడు అరెస్టు చేయబడి ౧ సంవత్సరపు కఠినశిక్ష విధింపబడిన బుర్రా సూర్యనారాయణరెడ్డిగారు డిసెంబరు ౧వ తేదినాడు కడలూరు జెయిలునుండి విడుదలైరి. అచ్చట మంచికూరగాయలు లేవనియు, ఈ సంవత్సరమున ఎన్ని మొరలు పెట్టుకొన్నను సూపరింటెండెంటుగారు వినలేదనియు చెప్పిరి.

జి. ఐ. పి. రైల్వే సమ్మె

ఈవారము తుదివరకు వాయిదా

ఢిల్లీ: డిసెంబరు ౧౭

నిన్నటి అర్ధరాత్రి రైలు పనివారు ప్రారంభింపదలచిన సమ్మె కట్టబడలేదనిన మాట. అయినను వివాద విషయములయొక్క అంత్య పరిష్కారమును గూర్చి యూనియనులు ఈవారాంతము వరకును మాట్లాడుటవలన సమ్మె తప్పినది.

పోయినరాత్రి రైల్వే యూనియనులు తెల్లాపూర్లో ఒక సభచేసి, వారి తగ్గింపుల మాటను మానకుంటే డిసెంబరు ౨౧వ తేదినాడు సమ్మెకట్టు నిశ్చయించిరి. ఏమియు తెలియబడుటలేదు. (అ. ప్రె.)

నిజామురాష్ట్రపు తెలంగాణ రయితులకు విజ్ఞాపన

అయ్యా, తాము తమతమ గ్రామముల భూములలో ఒక ఎకర విస్తీర్ణమునకు ఏకారు ఎంతెంత వరిపంట పండుచున్నదో క్రమముగ యుపకారార్థముగా వివరముతో తెలుపగోరుచున్నాను.

దయానుములగు నిజాము దొరతనమువారు మాగాణి భూములపై నావకొలము మొత్తము పన్ను, వ్యాపంకి కోటు అందులగమే తీసుకొనుచున్నారు. ఇందువలన దొరతనమునకు రయితులకును లాభనష్టములు ఏవిధముగ కలుగుచున్నవో నిరూపింపబడును.

అందఱును ఇద్విషయమై శ్రద్ధ వహింపవలసియున్నది. కావున త్వరలో క్రింది చిరునామాపై తెలుపుద్వారా విషయములను వివరించగలరని నమ్ముచున్నాను.

ఇట్లు
బుధజన విధేయుడు
బి. కనకారెడ్డి
రాయపల్లి, పోస్టు తూప్రాన్

శ్రీఘనత వహించిన నిజాము ప్రభువుగారు శ్రీరాజాబహద్దర్ కొత్వాలు వేంకటరామారెడ్డి ఓ. బి. ఇ. గారికి

సధికార కాలమును హెచ్చించిన సందర్భమున ఆంధ్రుల పక్షమున అర్పించిన

అభినందన పద్యములు

సీ. శ్రీలచే సద్గుణశీలచే జెలువొంది ♦ యలరుచుందురు రెడ్డికులమువారు
నీతిచే సజ్జనప్రీతిచే జెలువొంది ♦ యలరుచుందురు రెడ్డికులమువారు
భక్తిచే ధర్మానురక్తిచే జెలువొంది ♦ యలరుచుందురు రెడ్డికులమువారు
ఈవిచే నెంతయు ఠీవిచే జెలువొంది ♦ యలరుచుందురు రెడ్డికులమువారు
గీ. అట్టి కులమున జన్మించి యశముగాంచి ♦ తండ్రి కేశవరెడ్డిని ధన్యుజేసి
మించుభక్తిని ప్రభుని సేవించినావు ♦ ప్రజకు వెలిగిడ్డి! వేంకటరామరెడ్డి!
సీ. యోగ్యమిత్రుడవని ఓ. బి. ఇ. బిరుదమ్ము ♦ మెచ్చి బ్రిటిష్వార లిచ్చినారు
రాజాబహద్దురన్ రమణీయ బిరుదమ్ము ♦ మెచ్చి నిజాముగా రిచ్చినారు
కుల శిరోమణియను కొమరారు బిరుదమ్ము ♦ మెచ్చి నీ కులమువా రిచ్చినారు
భక్త రత్నంబను భవ్యమౌ బిరుదమ్ము ♦ మెచ్చి పరాత్పరు డిచ్చినాడు
గీ. దీనకల్పద్రుమంబను దివ్యపదవి ♦ మెచ్చి నీ ప్రజలెల్లరు నిచ్చినారు
అన్నిటను ధన్యతముడవై యలరినావు ♦ ప్రజకు వెలిగిడ్డి! వేంకటరామరెడ్డి!
సీ. వసతులన్నియు గల్గు భవన [illegible] రెడ్డి ♦ విద్యార్థులకునిచ్చి వెలసినావు
భవ్య విజ్ఞానంబు బాలికామణులకు ♦ [illegible] సంస్థలను దోడొసగినావు
ఆంధ్రసోదరుల ధర్మాశయంబు ఫలింప ♦ జేతనౌ సాయంబు చేసినావు
అలయించు దుష్టులు దలలెత్తకుండంగ ♦ వంచి లోకులమెప్పు వడసినావు
గీ. నీకు సముడన్న లోకాన నీవెయంచు ♦ బొగడుచుండంగ జనులెల్ల నెగడినావు
సుగుణములె జీవితంబున జూపినావు ♦ ప్రజకు వెలిగిడ్డి! వేంకటరామరెడ్డి!
సీ. రక్షణోద్యోగాన దక్షుండవనుటకు ♦ కొత్వాలు పదవియే గొప్పసాక్షి
స్వామిభక్తిని నీవు చతురుండవనుటకు ♦ దనరెడు నీ బిరుదములె సాక్షి
ప్రజలకు హితుడవై [illegible] ♦ సధిప్రు హెచ్చించిన యనధసాక్షి
సద్గుణంబులకెల్ల సదన [illegible] విమలమైనట్టి [illegible] సాక్షి
గీ. అనగ నర్హిల్లుచుంటివీ వనదిసమ్ము ♦ పరమ దీర్ఘాయురారోగ్య భాగ్యములిసి
యేలుగావుత నిన్ను సర్వేశ్వరుండు ♦ ప్రజకు వెలిగిడ్డి! వేంకటరామరెడ్డి!
సీ. ఆంధ్రజాతికినెల్ల నాభూషణంబయి ♦ యలరారుచుండెను [illegible] చరిత
ఆంధ్రజాతికినెల్ల నాదర్శమూర్తివై ♦ కనరారుచుండెను ధన్యచరిత
ఆంధ్రజాతికినెల్ల నాప్తబాంధవుడవై ♦ పరగుచునుండెను భవ్యచరిత
ఆంధ్రజాతికినెల్ల సమరవృతుండవై ♦ రాజిల్లుచుండెను రమ్యచరిత
గీ. ఆంధ్రవిద్యార్థి వసతి గృహంబు నొకటి ♦ గలుగజేయంగ [illegible]
ఆంధ్రులొసగెడు దీవెన లందికొనుము ♦ ప్రజకు వెలిగిడ్డి! వేంకటరామరెడ్డి!
గీ. నీకు మున్మూరు లధికారి నియతిచాల ♦ హెచ్చెనని విని యాంధ్రులమెలమితోడ
జిరము నినుగావ నీశ్వరు బరమ పురుషు ♦ నెంతయును వేడుచున్నాము సంతతమ్ము

ప్రజకు వెలిగిడ్డి! వేంకటరామరెడ్డి!

వెలిగిడ్డి=కామధేనువు

ఆదిపూడి. సోమనాథరావు

హైద్రాబాదు (దక్కన్)
13 3-42 ఫ.

స్టేటు కౌన్సిలు సభ

[illegible] బిల్లుకు [illegible] జయము

ఆసెంబ్లీ [illegible] బిల్లుపై [illegible] జయము గలిగెను [illegible] చర్చ జరిగెను.

హోము సెక్రటరీ [illegible] బిల్లును [illegible] అనుకూల పరిస్థితులను [illegible] బిల్లును [illegible]

నవాబు సర్ మెహరుమా [illegible] అల్లుద్దులుషా [illegible] నవాబు [illegible] ఇ. [illegible] ప్రసాదు, [illegible] ఖండించిన [illegible]

మధ్యాహ్న భోజనము తరువాత [illegible] చర్చ జరిగె [illegible] హోము సెక్రటరీగారి ప్రతిపాదనము [illegible] ఓట్లతో [illegible] ౧౦ మంది ప్రతికూలముగ ఓటుచేసిరి, వారిలో ౩ గురు కొత్తగా నేర్పడిన ప్రోగ్రెసివ్ పక్షమునకు చెందినవారు, ఇద్దరు ఏపక్షమునకు చేరనివారు, ఒకడు [illegible] సభ్యుడు.

ఊరి లా కస్తూరి బాయిలకు పురపాలకుల స్వాగతము

కొకినాడ [illegible]

కొకినాడ పురపాలక [illegible] కస్తూరిబాయికి ఊర్మిళాదేవికి [illegible] స్వాగతము సమర్పించిరి. (ఆ. ప్ర.)

మ॥ నుం॥ వ॥ నిజామువారి సంస్థాన రైల్వే

నోటీసు

౧౯౩౩ జనవరి ౧ వ తేదినాటికి, [illegible] నేయు, వికారాబాదు [illegible] భాగమందు నడచు [illegible] ఎక్స్‌ప్రెసు [illegible] ౧౦ [illegible] ఎక్స్‌ప్రెసు [illegible] ప్రయాణీకులను [illegible] టకును, [illegible] కొల్లూరు [illegible] స్టేషనులకు [illegible] వద్ద నిలుచును. ప్రయాణీకులను [illegible] అనగా, అయా సందర్భములబట్టి కొల్లూరు స్టేషనుకుండి గాని, [illegible] స్టేషను [illegible] ప్రయాణము చేసినట్లుగా ఎంచబడుదురు; [illegible] విధింపబడును. [illegible] పురమువద్ద [illegible] ఎక్కువట్టిగాని ప్రయాణీకులకు [illegible] వసతి ఏర్పరుపబడును.

చీఫ్‌ట్రాఫిక్ సూపరింటెండెంటు ఆఫీసు, సికింద్రాబాదు దక్కన్ ౧౯౩౩ [illegible]

ఏ-చ్ [illegible] ఎల్లియట్స్ చీఫ్‌ట్రాఫిక్ సూపరింటెండెంటు

ప్లేగు

భయములేదు! [illegible]!!

మహామారి నివారణయంత్రం ౫ రూ

ఈయంత్రము [illegible] ఇట్టియంత్రములు [illegible] ధరించి [illegible] ధరించుకొనవలెను. [illegible] యంత్రములు [illegible]

[illegible]

సి. యస్. శాస్త్రి

[illegible] అగ్రహారం, (మద్రాసు)

గోలకొండ పత్రిక
... నామసంII మార్గశిర ... ౪
శనివారము

మహారాజ శ్రీకృష్ణ ప్రసాద బహాదరుగారి సూచనలు

ఉస్మానియా విశ్వకళాపరిషద్విద్యాలయ దినోత్సవము

గత శనివారమునాడు జరిగిన ఉస్మానియా విశ్వకళా పరిషద్విద్యాలయ దినోత్సవమునందు అధ్యక్ష పదవి నలంకరించి విద్యార్థులకు ఒహుమతుల నిచ్చిన తరువాత, మహారాజ శ్రీకృష్ణ ప్రసాదబహాదరుగారిచ్చిన యుపన్యాసము అర్థగాంభీర్యము గలిగి కరణీయముల విషయమున అత్యుత్కృష్టములును అత్యవసర యుక్తములునగు భావములను బోధించుచున్నది.

ఈ యుపన్యాసము విద్యార్థుల హృదయములయందు దేశభక్తిని పురికొల్పునట్లున్నది. మహారాజ శ్రీకృష్ణప్రసాద బహాదరుగారు ఇట్లు వచించిరి.

"మన దేశమందిపుడున్న పరిస్థితులను వలంచి మన ప్రాచీనాభిప్రాయము ననుసరించి తమ మాతృదేశముయొక్క సంపదయు ఆచార వ్యవహార సౌష్ఠవమును నత్యధిక వృద్ధిగాంచు పనుల సేవజేయుటకు ఉస్మానియా విశ్వవిద్యాపీఠపు విద్యార్థులు తోడ్పడెదరని నేనాశించెదను."

ఈ వాక్యము పురికొల్పు దేశభక్తి లేని నరుడు నిరుడుగాడు. దేశభక్తియను పరోపకార బుద్ధికి రెండవ స్వరూపము సర్వమానవ సమష్టి శ్రేయమునకు ఒక మెట్టు. కృష్ణప్రసాదబహాదరుగారు ఈ వాక్యమునందు ప్రస్తుతము మన దేశ వాంఛనీయముగా లేదని సూచించుచున్నారు. ఈ దశను బాగుచేయుటకు ఎన్ని యాటంకములు కలిగినను లెక్కసేయక త్యాగబుద్ధితో జయము కలుగునంత వరకు తోడ్పడుటకు విద్యార్థులు సంసిద్ధులు గాకున్న యెడల వారు నేర్చిన కళాశాల శాల విద్యయంతయు వ్యర్థమే యగును. తన జీవనమును తాను గడుపుకొనుచు పరుల విషయమే చింతయులేక యుండుటకు కళాశాలలలో చదువ వలసిన పనిలేదు. ఉన్నతవిద్య నేర్చినందుకు ప్రత్యేక ప్రయోజనము ఉన్నత భావములతో హృదయ సంస్కారమును గావించుకొని స్వార్థత్యాగ బుద్ధివలన లవవము కొనుటయే యగును. శ్రీకృష్ణ ప్రసాద బహాదరుగారు బహుమతులను పంచిపెట్టిన రోజుకు పూర్వము జరిగిన యువధానమందు పువ్వుల సౌందర్యమును గూర్చి మాత్రమే వర్ణనలు చేసి దేశభక్తిని గురించిన గీతములను వదలినందుకు ఆవాభంగము నొందిరి. అట్టి దేశభక్తి గీతములు మిక్కిలి యావశ్యకములని వారు చెప్పిరి. వీరియొక్క బోధను విద్యార్థులు మనస్సులయందు నిల్పి తిన్నగా సారముగా కపటములేక వర్తించెదరుగాక యని మేము కోరెదము.

మహారాజ శ్రీకృష్ణ ప్రసాదగారు కన్నడ మహారాష్ట్ర సంఘములను కళాశాలయందు స్థాపించినందుకు సంతసమును తెల్పుచు తెలుగు సంఘము లేకుండుట చింతనీయమనియు త్వరలో అది యేర్పడవలెననియు సూచించిరి. ఉస్మానియా విశ్వవిద్యాపీఠము మన ఘన నిజాము గారి సంస్థానమునకై స్థాపింపబడినది. ఈ సంస్థానమునందు అధిక సంఖ్యాకులు తెలుగువారు. అల్ప సంఖ్యాకులగు మహారాష్ట్రులకును, కన్నడము మాట్లాడు వారికిని విశ్వవిద్యాలయమందు సంఘములను స్థాపించినపుడు అధిక సంఖ్యాకులగు తెలుగువారికి అట్టిసంఘము లేకుండుట సరిగాదు. త్వరలో శ్రీకృష్ణప్రసాదగారి సూచన కార్యరూపమును జెందగలదని నమ్మెదము.

గత సంవత్సరము మహారాజ శ్రీకృష్ణ ప్రసాదగారు ఉస్మానియా విశ్వకళా పరిషద్పట్టభద్రులు ఎంతమంది ఏయే యుద్యోగములలో నున్నారో, ఎంత మంది నిరుద్యోగులుగ నున్నారో, ఎంతమంది పల్లెలలో పని చేయుచున్నారో, ఎంత మంది పట్టణములలో పని చేయుచున్నారో తెలుపుడని అధికారులను కోరియుండిరి. ఈ వివరములను దెలుపు పట్టిక యింకవరకును పూర్తిగానటులున్నది. త్వరలో నిది పూర్తి గావలెనని కృష్ణ ప్రసాదగారు హెచ్చరించినారు. విశ్వవిద్యాలయముల యొక్క ముఖ్యోద్దేశ్యము జ్ఞానాభివృద్ధిజేసి విద్యార్థుల హృదయములయందు గొప్ప లేనిను నాటుటయేయైనను, వారి జీవనోపాయ విషయముగూడ ఆలోచింపదగిన విషయము. మొదట జీవనోపాయము లేక ఏపనియు జరుగదు. కావున ప్రతి విశ్వవిద్యాలయమును తన పట్టభద్రు లెట్లు కాలము గడపుచున్నారో విచారించుచుండవలెను. ఉస్మానియా విశ్వవిద్యాపీఠ బిరుదములనుపొంది సంస్థానమందలి యువకుల హీనస్థితి ననుభవించుట శ్రీకృష్ణ ప్రసాదగారికి గిట్టదు. ఉస్మానియా విశ్వవిద్యాపీఠముయొక్క గౌరవమును ఔన్నత్యమును కాపాడవలయునన్న అధికారులు ముందుగా శ్రీకృష్ణ ప్రసాదగారు సూచించిన పట్టిక నేర్పరచి దానినిబట్టి తెలియు లోపములను సవరించుటకు యత్నింపవలయును. అనేక విశ్వవిద్యాలయములు ఉద్యోగము దొరకక అల్లాడుచుండు తమ పట్టభద్రులకు ఉద్యోగముల నిప్పించు యత్నములను చేయుచున్నవి. అట్టి ప్రయత్నములను చేయుటకు ఉస్మానియా విశ్వవిద్యాలయమునకును నొక శాఖయుండవలయు మంచిదియని మా యభిప్రాయము.

మొగలాయి కథలు

బీబీ జాన్

సుల్తాన్ ఇబ్రహీంలోడీ ఢిల్లీలో రాజ్యం చేస్తుండంగాను ఒకవిచిత్రమైన సంగతి సంభవించింది. ఆకాలంలో సామానుల నేపూర్లో నకడు వ్యాపరం చేస్తూవుండేవాడు. ఒకనాడు దూరదేశానికి వ్యాపారనిమిత్తమై పోవలసివచ్చి వాడు పక్కయింటిస్నేహితునితో యిట్లా చెప్పిపోయినాడు.

"అశేయార్. యింట్లో పడుచు బీబీవున్నది. ఏబాధ పిల్లకాను నున్నాడు. ఎవ్వరూలేరు. నేను వచ్చేవరకు దినమూ యింట్లోకిపోయి విచారించుకోంటూ వుండవల్సింది."

వ్యాపారి వెళ్లిపోయినాడు. ప్రక్కయింటివాడు యింట్లోకి వచ్చేవరకు నక పయనునాడు యింట్లో బీబీతో మాట్లాడుతూ ఉన్నాడు. ఎవరో బీబీపాల వద్దవుండేవచ్చేకదా అనుకొని పూర్తిగా పోయి గాడు తిన్నట్లు వచ్చుచుండినా ఆ యువకుడు బీబీజాన్ గారుమ్మ సరదాలతో కాలము పుచ్చుచుండేవాడు చూసినాడు. బీబీకొమ్మయం కలిగింది. "ఏంటి దీ తమాషా చూడారే" అని తనమనంలోకి వ్యాపారియింటికే వస్తూన అరంగుళాల గొడ్డే అద్దము కోవ మెల్లగా పకరంధ్ర మనచేసినాడు. దానిగుండా వ్యాపారి యింట్లో జరుగుతున్న తమాషా చూచిపెట్టి చూచినట్లు చూచినాడు. ఆనాడు కొత్త యువకుడు వచ్చినాడు. మంచిబట్టలు తొడిగినాడు. అత్తరు గుమగుమలాడు సర్వ దేహారంధ్రములో గుండె ప్రక్కయింటివాడు మక్కతో దూరినది. యువకుడు మంచి వాళ్లను తెచ్చినాడు. దాన్ని స్నానధూపాల పరచినాడు. దానిమీద దస్తర్ ఖాన్ వేసినాడు. మంచిమంచి మిఠాయి. ఫలాహారాలు పెట్టినాడు. సారాయిబుడ్లు రెండు పెట్టినాడు. సాంబ్రాణి పెట్టినాడు. "చలో బిస్మిల్లా" అన్నాడు. ఇద్దరు మెచ్చటాడుమ ఖాచేసినారు. కైపెక్కింది. ఇంక అనేకమైన క్రీడలు చేసినారు. ప్రక్కయింటివాడు కండ్లుతెరచి చూస్తున్నాడు. ఇట్లా వారిద్దరు క్రీడిస్తుంటే చంటిపిల్ల కేవ్వుమన్నది. ఇదేమి పీడ అని దానికిన్ని పాలుత్రాపి నిద్ర వచ్చిందనుకొన్నది. మళ్లీ కేవ్వుమన్నది. కోపమువచ్చింది. సరసములో భంగము కలిగిస్తావా అని దాని గొంతుపిసికి చంపింది తల్లి. కొంతసేపటికి యువకుడిట్లా నున్నాడు "ఏమి, పిల్ల అరుపు చాలాసేపటినుండి లేదేమి."

బీబీ— "అరువకుండా ఇంతజాం చేసినా

యువ— అంటే

బీబీ— జహన్నంకు పంపినా?

యువ— చంపినావా?

బీబీ— అవును, నీకోసమే.

యువ— అరెరె! యిదేమి అన్యాయము, నేనిక్కడుండను పోతాను తీ.

బీబీ— ఆరే, ఇదంతా నీకోసరమే కదా చేసింది

యువ— ఖుదాహాఫిజ్. నీకే పదివేలు సలాములు. పోతా

బీబీ— పోనివ్వకొం పిల్ల కీయింటిలో నామాలతో గోపాతిపెట్టియొన పోవా?

యువకుడు గడ్డపారతో గుంతత్రవ్వి శిశువును అందులో పెట్టి పోతున్నాడు.

బీబీ— అదేగడ్డపార పనువకొద్ది యెత్తి వానితలపై మోదింది వాడు శవమై గుంతలో పడ్డాడు. పిల్లను వాన్ని పెట్టి నగా బూడ్చింది. ప్రొద్దున్నే యేక్కడలేని మోఖము తెచ్చుకొని కొన్ని కొంత ఉక్కగావుంటే తలుపు, తెరుచుకొని నిదురపోవుంటే వాళ్లను తోడేలు యెత్తుక పోయింది. లబలబ కొట్టుకొంది. ఇరుగు పొరుగువారు వచ్చి పోదార్చిపోయినారు.

ఇంతలో మొగడువచ్చినాడు. మొగనిముందు యింకా వెక్కవెక్కిపడ యేడ్చింది భార్య. అంత ప్రక్కయింటివాడు వచ్చి ఓయీ నాయింటికిరా నేనుకూడా నీతో కొంత మాట్లాడేదివుంది అని పట్టుకొనివెళ్ళి తాను చూచినదంతా చెప్పి నీవు ఇప్పుడే పోయి నాకీయింట్లో ధనము దొరికింది గడ్డపారతే అని నీ బీబీకి చెప్పుము అన్నాడు. వ్యాపారి నిర్మింతపోయినాయినా నిజము చూస్తామని యింటికిపోయి "బీబీజాన్! ప్యారీ! నాకీ! నిన్న కలలో మనయింట్లో నొకమూలలో ధనమున్నట్లు కనబడింది. చూస్తామా!" అన్నాడు. బీబీ వెంటనే పరగెత్తుకుంట గడ్డపార తెచ్చియిచ్చింది. మొగడు సరిగా పిల్లను పూడ్చినచోటనే త్రవ్వబట్టినాడు. బీబీకి ప్రాణాలు పైన లేచిపోతున్నవి. వెంటనే యిల్లు అంటుపెట్టి బయటకురికి లాఠీలుపు కొలిపోతున్నది. నాప్రియుడు మమ్మూగాడు కొట్టుతున్నాడు. రండిరండి రక్షించండి అని అరిచింది. అంతలో వచ్చేలోపలనే మొగడు గుంతలో మాడిపోయినాడు. ఇదంతా అదేందులోనుండే చూస్తుండిన ప్రక్కయింటివాడు తలారికిని పోయి కొత్వాలుసాహెబును పిలుచుకొని వచ్చి యావత్తు కథంతా చెప్పి శవాలను త్రవ్వించి చూపించినాడు. అప్పుడు కొత్వాలుసాహెబుగారు ఆ బీబీని బజారులో నడుమునంటు పాతిపెట్టించి సిపాయిలను పిలిపించి అమ్ములతో గురిపెట్టి చచ్చేవరకు కొట్టించినాడు.

(ఇలియటుచరిత్ర ౫ వ వాల్యూము పుట ౧౫౧ చూడుడు.)

గాంధిమహాత్ముని లేఖ

కె. మాధవనుగారికి

...యాత్రికుల దేవాలయ ప్రవేశ ప్రచారోద్యమము ... ప్రజాభిప్రాయము ... శ్రీ కె. మాధవనుగారికి గాంధిమహాత్ము ... వ్రాసినారు. అందలి సారము:

"మనము సత్యమునకు ... ఫలము ... ఆలయములో ... దేవాలయములలో ప్రవేశమును కోరుదురో, ఆ ప్రయత్నమును చేయుడు ... ఈ ప్రపంచములో చేయుదుము అదే మన రాజాలము."

(అ. ప్రె.)

పట్టెటూరి ప్రజల నివేదనము

ఆబీకిస్తు

వెంసూరు పట్టి

ఆబికిస్తు గడువు సమీపించుచున్నది. కిస్తుచెల్లించుటకు రైతు ఆధారములేక నేస్సకాడు అల్లాడుచున్నాడు. నిన్న మొన్నటి వానలవలన కొన్నిచోట్ల ఫలించి వరిపైరు పడిపోయి దాదాపు అనుగుభాగమంతయు, బురదలో మురిగి పాడైపోవును. సమయమును గమనించి సావుకారులు నూటికి నాలుగువృన్లు యిత్తువా మూడువృద్ధులు ఇస్తావాయని జట్టీమార్గముగా ప్రశ్నించుచున్నారు. ఇట్టి విషమస్థితిలో రైతు ఆబీకరీపు రెండు కిస్తులు చెల్లించుటకు గతిలేక యున్నాడు. ప్రతి తాలూకా కచ్చేరినుండి పైరుల స్థితిగతుల రిపోర్టు ప్రభుత్వమువారు తెప్పించి యుందురు. బీదపడి కుంటికిని గుడ్డికిని మారుడై నరైతుపై దొరతనమువారు కరుణవహించి సహృదయదృష్టితో కాలపరిస్థితిని గమనించి ఆబికిస్తుకుపూర్వము తగుపీవ్యవస్థను చేయుదురని ప్రార్థించుచున్నాను.

(ఒకరైతు)

హరిజనులకు దేవాలయము ప్రవేశము

గుల్బర్గా

గుల్బర్గాలో వీరశైవులకు ముఖ్యమగు శరణబసప్ప దేవాలయములోనికి హరిజనులకు ప్రవేశమొసగ బడెనని తెలియుచున్నది.

నాటకప్రదర్శనము

హనుమకొండలో మధుసేవనాటకము లలితకళా సమాజమువారు మనోహరముగా ప్రదర్శించిరి. నటులు ఈనగరవాసులగు యువకులు. శిక్షకులు మైపూరి కృష్ణమూర్తి సి. నరసింహారావు మున్నగు నాటకకళావిదులు ప్రథమప్రయత్నమయ్యు నాటకప్రదర్శనము మనోజ్ఞముగానున్నందులకు నటవర్గము నెంతయు ప్రశంసింపవలసియున్నది.

నాటకమున ప్రధానపాత్రము రఘునాథరావు. ఇతడు తొలుత సంస్కర్తగనుండి దుస్సహవాసముచే పానము వేశ్యాలోలత్వముల కలవాటుపడి సమస్తవిధముల నష్టపడి తనకులకాంతకతన నీతిగలచి జీవితము దిద్దుకొనును. ఈపాత్రము ధరించిననటుడు పిసిమాఅక్టరు. సంగీతసాహిత్యవిదుడు. మొదటినుండి ఈపాత్రము చక్కగ నిర్వహింపబడినది. సంస్కర్తగా నున్నప్పటి ఉన్నతభావములు, వేశ్యాలంపటుడైనప్పటికొంగారమిాసములు త్రాగుబోతుగా నున్నప్పటిదీనస్థితి కథానుకూలముగా నున్నది. కర్మసాత్రమునిర్వహించిన నటుడు చాల సమయోచితముగనటించినాడు. వాడుకభాషలో వ్యవహారముచున్న సామాన్యవ్యక్తి చేష్టితములవలె తనవంతుకని పించినాడు. చాలభాగముకేవల, త్రిమునహాజముగానున్నది. పద్యభాగముకంటె గద్యభాగమిానటులుచక్కొప్పియున్నది.

త్రాగుబోతురంగడు నాటకమున పేరుకెక్కిన తుంటరిహాస్యజీ పాత్రముధరించి రక్తికెచ్చుటకష్టము. రంగస్థలమునకు నూతనుడగు యువకుడీ పాత్రమును జక్కగ నిర్వహించినాడు. ఉన్మత్తప్రలాపములు, అర్థములేనిపాటలు ఒడలుతెలియని నర్తనము నిజముగ త్రాగుబోతురంగస్థలమున నవతరించెనని పించెను. తనయజమానురాలికి విషమిచ్చి చంపుటకు సంశయించి చూపినముఖభావములు, మద్యమత్తుడై యొనర్చు నేత్రచలనము ప్రశంసనీయము.

కస్తూరి. ఒకవేశ్య. కథాంశములో చాలభాగము ఈపాత్రముపై నాధారపడియున్నది. వేషధారి నాటకరంగమున బేరెన్నిక గన్నవాడు పతకములనందినవాడుగాన యీనధర్మము చక్కగనిర్వహించినాడు. కస్తూరి విటులలోనగునటలో జేయు మోసములు లేనిప్రేమ ప్రకటించుటలు, తెచ్చికోలుసిగ్గు, ఒకమారె యిరువురివిటుగ్గురి మోహించుట మున్నగు తావుల ముఖరసము, ఎంతయు ఒప్పియున్నది. నిర్మలపాత్రధారి రాకపోవుటచే ఆభారము ఈనటుడే వహింపవలసివచ్చుటచే నుభయపాత్రములు భేదములేకుంటచే గొంతరసభంగమగుట శోచనీయము.

విశ్వాసరావు. వేశ్యాసహోదరుడు, తుదకు నృత్యవిటుడు. మొదలుపాత్రములు సమయోచితములుగనున్నవి. తగిన ప్రోత్సాహములేకున్నను స్వయంకృషితో నాటకకళ వెలయించు ఈ సమాజము అచిరకాలమున వృద్ధికిరా భగవానుడనుగ్రహించుగాక, ఇంకను గొన్నినాటకముల నీసమాజము శీఘ్రకాలమున ప్రదర్శింతురనియు – నంకరము స్థలాంతరముల కేగుదురనియు తెలియుచున్నది, రాబోవునాటకములనుగురించి ఇంకను వివరములు వ్రాయుదును.

(విలేఖరి)

గురువయ్యూరు సమస్య

జామొరినుగారి గురువయ్యూరు దేవాలయములోనికి అస్పృశ్యులను ప్రవేశింపనియని లేనని ప్రార్థించుదురు నంతకములు పెట్టినవారు డిసెంబరు ౧౭ వ తేదివారిలో ౩౦౦౦ మంది కలరు.

పటిటనీటిలో బాలుని మరణము

జోగిపల్లి తాలూకా శరపురాము

(ఒకవిలేఖరి)

మార్గశిర శు॥ ౧౪ లు:—

మైగ్రామమునకు పూర్వదిశయందు యిరువది అయిదుగజముల దూరమున వకవాదికలదు. చిన్నకతవకతోడ కలదు. పొలములనీటికై రైతులు ఆకతెవద్దన నీరుపోకుండ కట్టకట్టినారు. నీళ్లు కన్నులబల్ల వానాలమ్రరినుండి కమ్మని వాండ్లు ఫ్రగ్రామము చుట్టిరికమునచ్చియుండెను. మహారు రెండున్నర సంవత్సరముల యీడుగల బాలుడు వినోదార్థమై పోయి రెండుపూర్ణగల నీటియందు తుంగవద్ద మార్గశిర బ॥ ౮ ఉదయము సు॥ ౧౦ టకి విగతజీవుడై తేలియుండెను. ఆబాలునికి సొమ్ములకలవని బాలునితల్లి మొదలగువారు చెప్పుకొనుచున్నారు.

మహాఘనతవహించిన నిజాముగారి సంస్థానపు రైలు మార్గము

నోటీసు

౧౯౩౫ జనవరి ౧౫ తేదినాడును అనాటినుండియు, ఈ రైలుమార్గమునందు ప్రయాణము చేయుటకు వ్యాపారముచేయు కంపెనీలవారికి కావలసిన మొదటి రెండవ తరగతుల మైలేజికూపను పుస్తకములు, క్రింద తెలిపియుండు ధరలకు, సికంద్రాబాదు స్టేషను సూపరింటెండెంటు వద్ద దొరకును.

	బ్రాడుగేజి రూ. అ. పై.	మీటరుగేజి రూ. అ. పై.
మొదటితరగతి మైలేజికూపను పుస్తకముల వెల	౩౭౦-౦-౦	౨౩౮-౬-౦
రెండవ తరగతి మైలేజికూపను పుస్తకముల వెల	౧౮౦-౦-౦	౧౧౭-౩-౦

ఇతర నిశేష వివరములకు సికంద్రాబాదు స్టేషను సూపరింటెండెంటుకు గాని క్రిందచేవ్రాలుచేసినవారికిగాని వ్రాయుడు.

(ఆజ్ఞచేత)
డి.బి. ప్రవరు:
చీఫుకమర్షియలు మ్యానేజరు

చీఫుకమర్షియలు మ్యానేజరు గారి ఆఫీసు సికంద్రాబాదు డిశంబరు ౧౫. ౧౯౩౪

స్థానిక వార్తలు

ఎస్. సి. యస్. పరీక్షఫలితములు

౧౯౩౬ నవంబరు ౩౦వ తేది జరిపిన వైద్యపరీక్షలో వైద్యవర్గము ౧౯ మందిని హైదరాబాదు సివిలుసర్వీసుపరీక్ష కు పోదగినవారినిగా గణించెను. సివిలుసర్వీసుపరీక్ష ౧౯౩౬ డిసెంబరు ౨౬, ౨౭, ౨౮, వ తేదీలయందు జరుగును.

మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదర్‌గారి ప్రయాణము

మహారాజా సర్ కిషన్‌ప్రసాద్ బహదర్‌గారు డిశంబరు ౧౩వ తేదీన కర్నూలుకు ప్రయాణమైరి.

రెసిడెన్సీబజారులో ఎలుకలుపడుట

రెసిడెన్సీబజారులో ఎలుకలు ఎక్కువగా పడుచున్నవనియు జనులు యిండ్లను వదలిపెట్టుచున్నారనియు తెలియుచున్నది.

ఎ. వి. ఠక్కరుగారు

ఇప్పుడు దక్షిణయిండియాలో అస్పృశ్యులస్థితిగతులను కనుగొనుటకు సంచారముచేయుచున్న ఏ. వి. ఠక్కరు (అఖిలభారతాస్పృశ్యతా ప్రతిఘటక సంఘ కార్యదర్శి) గారు పూనా పోవునప్పుడు హైదరాబాదులోదిగి పుట్టెదరని తెలియుచున్నది.

మాదిరి యిండ్లు

హి॥ ఘ॥ నీ॥ నిజాముగారు అనుమతించినందున సిటీ ఇంప్రూవ్‌మెంటుబోర్డువారు నాంపల్లి మలకపేటలయందలి అనారోగ్యకరములగు నిండ్లనుతీసివేసి తక్కువఖర్చుతో మంచి యిండ్లను మాదిరికి కట్టించినారు.

ఇవి ఏ, బి, సి అను మూడురకములుగా నున్నవి.

ఇప్పుడు యీయిండ్లను ముఖ్యముగా ఇంప్రూవ్‌మెంటువారి చర్యలవల్ల ఇండ్లనువదలి క్రొత్తయిండ్లను మంచివాటి నికట్టించుకొనలేనివారికి కాకట్టడాని యిచ్చెదరు.

స్పెయినులో దారుణ యుద్ధము

యజమానులకును పనివాండ్రకును సంఘర్షణ

అనేకులకు చావులు. గాయములు

హేడ్రిడు: డిశంబరు ౧౨

వార్తె పిసాసుకు దగ్గర శాంటియాగోనాం క్సెల్లరను పల్లె సమీపమున పనివాండ్రకును యజమానులకును సంఘర్షణ యేర్పడి దొమ్మియుద్ధము ప్రారంభమైనది. ... ప్రజలందరును పరినారు ముగ్గురు చచ్చినారు ౧౪ మందికి అపాయకరమైన గాయములు తగిలినవి. అందులో మేయరుకు తల మీద గుండుదెబ్బ తగిలెను. ఇట్లే మర్క్షయాస సమీపమందు మాలాలో నూడ భయంకరపరిస్థితు లేర్పడెను. యజమానుల యిండ్లపై ఎవరును దాడి వెడలకుండునటుల సివిల గార్డులు సంరక్షణ మొసగిరి. పనివాండ్రను చంపి మరికొందరికి గాయములు కలుగునటుల చేసిరి. సోషలిస్టు పక్షమువారు యీ విషయమునంతయును కోర్టులో చర్చకు తెచ్చెదమని తమ యభిప్రాయమును చెప్పిరి. (ఆ. ప్రె.)

స్త్రీజన కల్పవల్లి

ధన్వంతరి, సుఖసంజీవిని, ఓషధిరత్నాకరము స్త్రీజన కల్పవల్లి ఇత్యాది బహుళ వైద్యగ్రంథ కర్తయుయైన్న, బెజవాడ నివాసులునగు శ్రీయుత పల్లిపల్లి భైరవమూర్తి పంతులుగారు గత శుక్రవారము నాడు రెసిడెన్సి బజారులోని ఉన్నత బాలికా పాఠశాలకు దర్శించి విద్యార్థినులకు ఆరోగ్య శాస్త్రమునకు గురించి అత్యంతోపయోగకరమగు ఉపన్యాసము లను బోధించిరి స్త్రీజనకల్పవల్లి గ్రంథ ... ములను జనని పవిసించిరి: ... ఉపన్యాసము విద్యార్థినుల కొరకైన హాలీ ... ఇచ్చుట కంగీకరించియున్నారు. పైపెలకు గ్రంథములు బాలికల ఉన్నత పాఠశాలయందు హైదరాబాదునందు ... ఇట్టి స్త్రీలపాలిటికి కల్పతరువు ... వచ్చును.

బొఘత్ తాలూకార్ది నిర్మాణము

౧ పరిపాలనలాభము నుద్దేశించి పని ఎనుకువగాను వేగ్గవముగాను చేయుటకు వీలగునటుల యిప్పటి మెదకుజిల్లా కంటెను భిన్నముగా చేసి దానుకొని యుండు మరియొక జిల్లా నేర్పరచుట అనుకూలమని తోచినందున, బొఘత్ తాలూకా మాత్రమే చేరిన, "బొఘత్ తాలూకార్ది" ౧౩౪౬ వ ఫసలీ అజూరు ౧ వ తేదినుంచి నిర్మించుటకైనదని యిందుమూలమున తెలుపబడుచున్నది. తాలూకార్దిగుని కార్యాలయము ప్రధానపట్టణమందుండును.

౨. సాధారణమైన రెవిన్యూపనివాక. యిప్పుడు రైల్వే లు సిటీ యింప్రూవ్‌మెంటుబోర్డు, కంటోన్మెంటుఆఫీసు, స్పెషలు కాంపెన్సేషను ఆఫీసరుచేయు పనియు. రెవిన్యూ శాఖసహాయకార్యదర్శి చేయు ,ముతాలిబా, పనులును తాలూకార్దిపనులుగ నుండును.

౩ బొఘత్ తాలూకాకు సంబంధించినంతవరకు,పోలీసు. యక్సైజు: లోకల్ఫండ్లు. మతవిషయములు ముఖ్యమగువిషయములలో తాలూకార్దు డుపయోగింపబడనగును. ఇతర పరిపాలనావిషయములందు విజ్ఞాపనలను అతనికే పంపుకొనవలెను.

౪ అజిలాకు ప్రత్యేకముగ పోలీసు యక్సైజు నూపరింటెండెంట్లు ఉండరు. మెదకుజిల్లా నూపరింటెండెంట్లే ఈ జిల్లాకును నూపరింటెండెంట్లు. ఈజిల్లాకుసంధించినంతవరకు వారు బొఘత్ తాలూకార్దుని సామాన్యమైన అజ్ఞలకు లోబడి పనిచేయవలెను. న్యాయవిషయములన్నింటికిని సిటీ సివిలు క్రిమినలుకోర్టులక్రిందనే బొఘతుజిల్లా యుండును.

విద్య, ఆరోగ్యము, పశువైద్యము ,ఆబ్కారీ, పి డబ్ల్యు డి శాఖలకు మెదకులోనుండు నాయకులే క్రొత్తజిల్లాకు సంబంధించిన ఆయాశాఖల పనులనుగూడ విచారింతురు.

(ఇ. బు.)

కాలమాననివేదిక

౧౩౪౬వ ఫసలీ వైశాఖతో అంత్యమగువారము

ముఖ్యవిషయములు

శీతోష్ణస్థితి:—ఈవారమంతయు వర్షము కొంచెము తక్కువతో ప్రారంభించి సుమారుగా కురిసినది. రాష్ట్రము నకంతయు సగటుసరి౦ ౪౬ కురిసినది. ఖమ్మముమెట్టు ౩ ౧౫ ఇంచులుండ్గకేటి పేటలో ౨ ౯౭ ఇంచులు ఔరంగాబాదులో ౨ ౭౩ ఇంచులు మహబూబ్‌నగరములో ౨ ౦౪ ఇంచులు ఇదియెక్కువకన్నను హెచ్చు మొత్తములు.

పైరులు—బీదరు నిజామాబాదులలో కొన్ని భాగములయందు చెఱకుపైరు చక్కగానున్నది. ఖరీఫుకోత ముగియవచ్చుచున్నది. అబీకోత బాగుగాజరుగుచున్నది. రెండు పైగనుమ అనేకములగుచోట్ల యీమధ్య కురిసినవర్షములవలన నష్టము సంభవించినది. దాబీ మంచిస్థితిలో నేయున్నది.

మెదకు మహబూబ్‌నగర్లలో శాలీభూములను సిద్ధముచేయుచున్నారు, బీదరు, నల్గొండ నిజామాబాదులలో అచ్చటచ్చట యీపనియిప్పుడే మొదలుపెట్టినారు. మెదకులో కొన్నిచోట్లభూమి దున్నుచున్నారు.

వ్యవసాయసామగ్రి:—మేతయు నీరున్ను చాలినంతయున్నది బీదరు, నాన్డేరు, ఉస్మానాబాదు, మెదకు, మహబూబునగరు, నల్గొండ, నిజామాబాదు, వరంగల్లు, అదిలాబాదులలో కొన్నిచోట్ల పశువులవ్యాధి ప్రబలియున్నది


ధాన్యములధరలు:—సరాసరిమీద రాష్ట్రమునందంతయు ధరలు విల్లెడగానుండెను.


గోధుమలు—	హాలీరూపాయ	౧ కి	౭ ౹౦	శేర్లు
బియ్యము—	,,	,,	౭	శేర్లు
జొన్నలు—	,,	,,	౧౩	శేర్లు


ఒ క్కొ క్క రూ పా యు యు

యుద్సువస్త్రముల అంగడి వద్ద

ఎక్కువసరకులను కొనును







పర్దు గుడ్డలు

క్రొత్త రకములలో అందమైన సరకు నీకేటువంటిదికావలెనన్న అటువంటిది దొరకును. గజమునకు అ ౬ పై. నుండి. ఇటువంటివెల మరియెక్కడదొరకదు.



చీరె గుడ్డలు

పట్టుచే నేయబడినట్లు మెరయుచున్న వాయిలు క్రొత్తరకములు ... అనేకములైన ... వస్తువులు ఇంతకన్న తక్కువధరలకు ఎక్కడ దొరకగలవు.



తువాలులు

రమ్యమైన రంగులు. టర్కిష్ టవలింగ్. గజమునకు రూ ౧-౬-౬. మొదలుకొని గలవు. చిన్నిపిల్లల అంచులుగల తువాలు ౧కి ౨-౨-౬. తెల్లమాకబ్యాక్ టవలు డజను ౧కి ౫-౧-౬

మధ్యాహ్నపు టీగుడ్డలు

అతిరమ్యమైన అల్లిక పట్టు అంచులుగలవి. ఒక్కొక్కటి రూ ౧-౧-౩ నుండి, మాత్రమే. వాటితో తులతూగు చేతిగుడ్డలు డజను ౧కి రూ ౨-౮-౦.



యుద్సు వస్త్రములఅంగడివద్ద నీవు ఖర్చుచేయు ప్రతియొక రూపాయకు నీకు ఎక్కువదొరకును: రకములో ఎక్కువ, గుణములలో ఎక్కువ, మరియు ధరలు చాలా తక్కువగనుక, గుడ్డలుకూడా ఎక్కువ. ఇదంతయు యుద్సు పద్ధతి వల్లనే సాధ్యమగుచున్నది. సరకు యంత్రాలయములనుండి నేరుగా చిల్లరఅంగళ్లకు పంపబడుచున్నది. ఇందువలన మధ్యవ్యవహారము చేయువారి లాభములు తొలగిపోవుచున్నవి, నీవుడబ్బు మిగిలించుకొనగలిగి దాని లాభములను పొందుచున్నావు.

అన్నియుద్సువస్త్రములును చాలా నాణెమైనవి; ఉతుకుటకు సులభమైనవి, చాలాకాలముండును, ఛాయపోదు. యుద్సువస్త్రములలో నవీనతమమైన రకములను రంగుల సంయోగములను నీకులభించును—ఇట్టిడిజైనులు మరియెచ్చటను దొరకవు. మేము చెప్పు అద్భుతమైన విలువగల సరకులను నీవుస్వంతముగా చూడుము: పట్టువలె కనబడునట్లు తీర్చియున్న నాణెమైన కోటుగుడ్డలు గజమునొకటింటికి ౧౦ అణాలంత తక్కువవెలకు దొరకును, అనేకడిజైనుల పర్దుగుడ్డలు గజము ఒకటింటికి ౭ అ. ౩ పై. లకు, అందముగా ముద్రింపబడిన వాయిలు గజము ఒకటింటికి ౭ అ, ౩ పై. లు మొదలుకొనిదొరకును.

యుద్సువస్త్రములను కొనుటవలన నీవుమరికొంచెము అధికముగా కొనగల్గుదువు—నీకు కావలసిన వస్త్రములు మరికొన్నింటిని, కొన్ని చేతిరుమాలులను, టీగుడ్డలను కొనగల్గుదువు. అయినను నీకు కావలసిన వస్తువులకంతయు నీవు మొదటయూహించిన డబ్బుకంటె ఎక్కువ ఖర్చు పెట్టవు.

(ఇచ్చియుండు ధరలు హాలీసిక్కా)

యుద్సువస్త్రముల అంగడి శనివారముతప్ప ప్రతిరోజున్ను తెరచియుండును.

EDSU Fabrics

యుద్సువస్త్రములు అల్లాఉద్దీను బిల్డింగ్, పత్థరుగట్టి, హైదరాబాదు

శ్రీకజిన్సుసతిగారిపై రాజద్రోహనేరము

ఒక సంవత్సరము విడిశిక్ష
ఎగ్మూరు పోలీసుకోర్టు

శ్రీమతి కజిన్సు సతిగారు ఈనెల 8 తేదీ 7 వ తేదిలందు గోఖలేభవనము, తిలక్ ఘట్టములందు గావించిన యుపన్యాసములు రాజద్రోహపూరితములై యున్నవనియు, కారణమున వానిని స్వంతపూచీగా పదివేల రూప్యములకును, ఐదువేలకు మరి రెండు పూచీకత్తుల నొసంగవలెనదిగను, ఒక సంవత్సరము వరకు సత్ప్రవర్తనకు పూచీ పడవలసినదిగా కోర్టువారు ఉత్తరువుచేసిరి. ఆ ప్రకారము సత్ప్రవర్తనకై పూచీ నొసంగుటకు శ్రీ. కజిన్సుసతిగారు నిరాకరించినందున 8 వ రాజధాని మెజిస్ట్రీటు శ్రీ దేవదాసుగారు గత శనివారము సాయంత్రము కజిన్సుసతిగారికి ఒక సంవత్సరము విడిశిక్షను విధించిరి.

కోర్టుభవనము వెలుపలను లోపలను, ద్వారము లన్నిటివద్దను పోలీసువారిని అడుగడుగునను కాపలాయుంచిరి. ముఖ్యమైనవారిని కొలదిమందిని తప్ప ఇతరుల నెవ్వరిని గాని కోర్టులోనికి రానియ్యలేదు. కోర్టువెలుపలి ద్వారముకడ ప్రజాసమూహము విచారణ ముగియువరకును ఆతురతతో వేచియుండిరి.

పోలీసు సాక్ష్యము

అపరాధపరిశోధక శాఖా ఇన్స్పెక్టరు రా॥ సా॥ రామనాథపిళ్లైగారి సాక్ష్యముతో విచారణ ప్రారంభమాయెను. వీరు సాక్ష్యమొసంగుచు శ్రీకజిన్సు సతిగారు 8 వ తేదిని గోఖలే భవనమున జరిగినసభలో గావించిన యుపన్యాసము సంక్షిప్తలిపి యందు తమ సబ్ ఇన్స్పెక్టరు ఘనశ్యామసింగుగారు వ్రాసికొని యుండిరనియు, ఆ యుపన్యాసముయొక్క ఇంగ్లాను వాదమును తాముచదివితిమనియు, ఆయుపన్యాసమును చదివినపుడు ప్రభుత్వము అక్రమముగను, న్యాయవిరహితముగను వర్తించుచున్నటుల భావము తోచెననియు, తిలకుఘట్టమునందు 7 వ తేది మరొకసభ జరిగెననియు, ఆ సభకు తాము నుండియుంటిమనియు, ఆ శాసనముల నుల్లంఘింపవలసినదిగను, అమెరికా, ఐర్లండుదేశప్రజలు భారతీయుల కీయుద్యమములో తోడ్పడ సంసిద్ధులుగా నున్నారనియు, శ్రీ॥ కజిన్సుపతిగారి యుపన్యాససారమనియు. కజిన్సుసతిగారు మంచి పలుకుబడిగలదనియు, 7 వ తేది జరిగిన సభయందు కజిన్సుసతిగారిపేరుతో కొన్ని కరపత్రములు పంచిపెట్టబడినవనియు. కమిషనరుగారిచే కజిన్సుసతిగారిపై జారీచేయబడిన నిషేధపు టుత్తరువులను గురించియును పల్కిరి.

సంక్షిప్తలేఖరి టి పి. ఘనశ్యామసింగ్ గారు, సాక్ష్యమొసంగుచు కజిన్సుసతిగారి యుపన్యాసములు వెంటనే తాము సంక్షిప్తలిపియందు వ్రాసికొంటిమనియు. శాసనధిక్కారమును కజిన్సుసతిగారు ప్రభోధించియుండిరనియు, 9-వ తేది కజిన్సుసతిగారు పీపిల్సుపార్కులో మరొక సభయందుమాటాడెదరని ప్రకటించబడెనుగాని అట్లు జరుగలేదనియు పల్కిరి.

పిదప సాక్షి శ్రీ. కజిన్సుసతిగారొసంగిన యుపన్యాసముల నుండి 44 అక్షేపణీయములగు కొన్ని భాగములను చదివి కోర్టు వారికి వినిపించిరి.

శ్రీ. కజిన్సు సతిగారు సాక్షులను క్రాసుపరీక్ష చేయుటకు నిరాకరించిరి.

శ్రీ కజిన్సుసతిగారి వాఙ్మూలము

కజిన్సు సతిగారు వాఙ్మూల మొసంగుచు 17 సంవత్సరముల గ భారతీయులలో తామును. తమ భర్తగారు సన్నిహితముగ సంబంధముకలిగి, కలసి మెలసి వర్తించుచుంటిమనియు పదిహేనేండ్లనుండి భారతమున భారతీయులతో నెట్లు వర్తించవలెనో అనుభవరీత్యా తెలిసికొంటిమనియు, భారతీయ మహిళా స్వాతంత్ర్యోద్యమమునకు వెంటనే యొసంగబడవలెననియు, ఆరంభమునుండియు తాము వాదించుచునే యుంటిమనియు, ... ఇదివరలో తాము పాల్గొంటిమనియు, 1930-31 సంవత్సరములో ప్రభుత్వమువారి నిర్బంధచర్యలను గాంధీ తాము దేశము గావించిన విషయములన్నియును జనసామాన్యమునకు విశదీకరించియుంటిమనియు, బ్రిటిషు ప్రభుత్వమువారి ... ప్రభుత్వమువారు ... భారతసోదర సోదరీమణులతో ... తాము ఐర్లండుదేశ గౌరవమును ... ప్రవర్తించి యుండజాలమనియు, ఈ స్వాతంత్ర్యమును ... తమ ప్రధానమంత్రులలో ... ప్రభుత్వమువారు ... విధించుచున్నదనియు, ఒక సంవత్సరముపాటు తమ స్వాతంత్ర్యము నడికట్టి, గాంధీజీ యొనర్చినట్లో రాబోవు రాజ్యాంగచట్టము అతిక అధ్వాన్నముగ నుండునని యు అందుపై విమర్శలన్నిటిని నిషేధించుటకు ప్రభుత్వము వారు ప్రయత్నించుచున్నారనియు ఊహింపవలసియుండునా యనియు పల్కిరి. ఇదియే బ్రిటిషు న్యాయమైనచో వాక్స్వాతంత్ర్యమునకు భారత స్వాతంత్ర్య పక్షమునకు తాము బాధననుభవించుటకు సంసిద్ధముగా నున్నందులకు సంతోషించుచున్నామనిరి. ఆంగ్లేయాధికారవిధాన మింకనూ నుష్టికి దొరకానివారలను సిగ్గుపడుచున్నామని పల్కిరి.

పిదప మేజిస్ట్రీటుగారు శ్రీ కజిన్సు గారియుపన్యాసభాగములను కొన్నింటిని తమ తీర్పునందాహరించి ఇండియన్ శిక్షాస్మృతి 124 (ఏ) సెక్షనుననుసరించి ఈభాగములు రాజద్రోహపూరితము లనియు. అందుచే క్రిమినల్ ప్రొసీజరుకోడు 118 సెక్షను ననుసరించి రు 10 వేలకు స్వంతహామీ, 5 వేలకు మరి రెండు హామీలలో సంవత్సరము వరకు సత్ప్రవర్తనకు పూచీ యొసంగవలసినదిగా ఉత్తరువు చేసిరి.

శ్రీ కజిన్సుగారు పూచీ నివ్వ నిరాకరించుచు తమ కిచ్చినదలోనున్న శీలమే ఇకముందును కలిగియుందు మనిరి.(నవ్వు)

అందుపై మేజిస్ట్రీటుగారు క్రిమినల్ ప్రొసీజరు కోడ్లు ౧౨౩ సెక్షను క్రింద ఒక సంవత్సరము లేదా, పైనుదహరించిన హామీలను చెల్లించునంతవరకును విడిశిక్షను విధించుచున్నామనిరి.

వెల్లూరు జెయిలునందు యూరోపియను స్త్రీలకు తావులేదనియు. అందుచే మదరాసు పినిటెన్షియరీయందే శ్రీ కజిన్సుసతిగారి నుంచవలసినదనియు ప్రాసిక్యూటింగు ఇన్స్పెక్టరుగారు నుడివిరి.

శ్రీ కజిన్సుసతిగారు తామందుల కంగీకరించుట లేదనియు. భారతీయ స్త్రీలతో బాటే తామెచటనుండినను సరే వెల్లూరునందే యుండగోరుచున్నామనియు భారతీయ స్త్రీల కంటెనే పాశ్చాత్యులును స్త్రీలుగాక పోలేదనియు (నవ్వు) పల్కిరి

... జైలులో నుండునది వీన్సాటు వేయవలెనని ప్రభుత్వమువారే గాని తమకేవిషయముతో సంబంధములేదనియు, ప్రస్తుతముమాత్రము పెనిటెన్షియరీకి పంపుటకు తాము ఉత్తరువుచేయుచున్నామనియు మేజిస్ట్రీటుగారు పల్కిరి.

పిదప శ్రీ కజిన్సుగారి పోలీసు బందోబస్తుతో పెనిటెన్షియరీకి గొంపోయిరి.

చైనా రష్యాల మైత్రి

జినీవా: డిసెంబరు ౧౩

జేమ్సుగారును లిట్వినాఫుగారును జరిగిన సంభాషణ రష్యాకును చైనాకును రాయబారపు సంబంధమును పునరుద్ధరించెను. రష్యాచైనాతో మైత్రీభావమును చూపగలదనియు ఈ దూర ప్రాచ్యదేశముల చిక్కులకు పసిఫిక సముద్రతీర రాజ్యములకు రాయబార సంబంధములు లేకపోవుటయే కారణమనియు లిట్వినాఫుగారు ప్రకటించిరి. ఈప్రకటన దూరప్రాచ్య దేశముల పరిస్థితులయందేదియో గొప్ప మార్పు రానున్నదని తెల్పుచున్నది. (అ. ప్రె.)

సత్యార్థప్రకాశము

మహర్షి స్వామి దయానంద సరస్వతులవారి హిందీ గ్రంథమున కను వాదము. పుటలు రాయల్ డబుల్ క్రౌను సైజు కాగితములు. చాలదాక. ౧ ప్రతికి ౨-౦-౦ పోస్టు మాత్రమే లేక ౧౫-౦-౦ కల్గారు వెంటనే తెప్పించుకొనుడు. లేదా మరల ఆశాభంగము కలుగును.

దొరుకు స్థలము.

ఆర్యసమాజ మందిరము
కనిడెస్సిబజారు
దక్షిణ హైదరాబాదు



Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.